THE HINDU



KHAMMAM, October 10, 2016
Updated: October 10, 2016 05:39 IST

# Khammam police go the 'smart' way

SPECIAL CORRESPONDENT

COMMENT · PRINT · T T
Like 9 Share Tweet G+1 0 in Share Pin it Share




Smart policing:Collector D.S. Lokesh Kumar, Superintend of Police Shahnawaz Qasim, and OSD Bhaskaran launching the RapidCop app in Khammam on Sunday.— PHOTO: G.N. RAO

In a significant step towards 'smart policing,' the Khammam police have embraced mobile technology in a big way by launching *RapidCop* , an integrated mobile application, to effectively prevent and control crime, improve the efficiency of day to day operations and accountability in the department.

The mobile app is equipped with a host of key features to facilitate two-way communication, GPS-based vehicle tracking system for real-time monitoring of the movement of vehicles, and incident tracking and reporting.

Collector D.S. Lokesh Kumar and Superintendent of Police Shahnawaz Qasim formally launched the app at a programme held here on Sunday. TrakitNow Technologies Pvt. Ltd., has developed the GPS-enabled app exclusively for the Khammam police.

Speaking on the occasion, Mr. Qasim said the control and command centre application will allow real-time tracking of the police patrol vehicles moving across the city at a click of a button. There will also be two-way communication between the control room and the police personnel in the field.

Any incident in the city can be reported to the control room by clicking and sending pictures and video clips from the scene of the crime through the mobile app. The app facilitates real-time incident reporting with "Dial 100" integration. This will, in turn, pave the way for quick response from the control room to any incidents of crime or any other emergency situations like major accidents and natural calamities.

Officer on Special Duty (administration) R. Bhaskaran and others were also present.

# HANS INDIA

# Police Commissionerate for Khammam

OUR BUREAU

**Khammam:** The Chief Minister, K Chandrashekar Rao, has on Sunday told the police department to initiate action for establishing Police Commissionerate in Khammam.

The development comes in the wake of Minister for Roads and Buildings Tummala Nageswara Rao's requisition to the CM during the recent cabinet meeting in Hyderabad.

In his letter to the CM, Tummala said that Khammam fulfils all the requirements of a Police Commissionerate. According to him, Khammam has been witnessing a rapid urbanisation. This apart, the formation of Commissionerate provides ease in administration of law and order as the district comes under extremist-affected areas identified by the Central government. The Commissioner's executive powers come in handy in the issuance of licenses pertaining to explosives and their transportation, the minister opined.



*District Collector DS Lokesh Kumar and Superintendent of Police Shahnawaz Qasim launching the Rapid Cop app in Khammam on Sunday*

Meanwhile, the Khammam police launched Rapid Cop app to bring in effective policing in the city. District Collector DS Lokesh Kumar and Superintendent of Police Shahnawaz Qasim launched the app.

All the police vehicles moving across the city can be tracked by a click of button. The app is integrated with Dial 100. It also provides two-way communication between the police on crime site and control room.

THE HANS INDIA Mon, 10 October 2016
epaper.thehansindia.com//c/13888763

# AndhraJyothy

# ప్రజాభద్రత కోసం 'ర్యాపిడ్ కాప్'



యాప్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

## యాప్ ప్రారంభంలో కలెక్టర్, ఎస్పీ

**ఖమ్మంక్రైం :** ప్రజాభద్రతను మరింత పటిష్టం చేసేందుకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన పోలీసువ్యవస్థను రూపొందించేందుకు 'ర్యాపిడ్ క్యాప్' యాప్ ఉపయోగపడుతుందని కలెక్టర్ లోకేష్‌కుమార్, ఎస్పీ షానవాజ్ ఖాసీం అన్నారు. జిల్లాస్పెషల్ బ్రాంచ్ సమావేశ మందిరంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ట్రాకిట్ టెక్నాలజిస్ సంస్థ రూపొందించిన ర్యాపిడ్ కాప్ యాప్‌ను కలెక్టర్, ఎస్పీ ఆవిష్కరించారు. పోలీసు అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించేందుకు , ప్రజలకు మేలైన మెరుగైన సేవలు త్వరితగతిన అందించేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా ఈవ్‌టీజింగ్, నేరాలు, రోడ్డుప్రమాదాలు, వాహనాలు నిలిచిపోయి రవాణాకు ఆటంకం కలగడం, ధర్నాలు, జాతరలు, ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు వచ్చే సమాచారాన్ని వెంటనే సంబందిత పోలీస్‌స్టేషన్‌కు చేరవేసి ఆలస్యం లేకుండా సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లేలా, అలాజరగని పక్షంలో వారి వైఫల్యాన్ని గుర్తించి వారిని బాధ్యులను చేయడంలో 'ర్యాపిడ్ కాప్' యాప్ ఎంతో ఉపకరిస్తుందన్నారు. అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులను కేవలం పోలీసు అధికారులు, సిబ్బంది చెప్పినట్టుకాక వాస్తవస్థితిని ఉన్నతాధికారులు తెలుసుకునేందుకు ఫోటో, వీడియోలను సైతం క్షణాల్లో కమాండ్,కంట్రోల్ వ్యవస్థకు చేరవేయడం వీనివల్ల సాధ్యపడుతుందన్నారు.

దీనిద్వారా అధికారులు సిబ్బందిలో మరింత బాధ్యతాయత పరివర్తన పెరిగేలా ఈ ప్రక్రియ దోహపదడుతుందన్నారు. ఈ ప్రక్రియలో జీపీఎస్ వెహికిల్ ట్రాకింగ్ కూడా ఉంటుందన్నారు. దీనిని కేవలం పోలీసు యంత్రాంగం మాత్రమేకాక స్మార్ట్ ఫోన్, ట్యాబ్‌లెట్, వెబ్ అప్లికేషన్స్‌తో చూసుకునే విధంగా రూపొందించి నందున సామాన్య ప్రజలు సైతం వినియోగించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ భాస్కరన్‌తోపాటు డీఎస్పీలు ఆర్.వీరేశ్వరావు, రాకేష్, ఎస్‌బీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ టి.తిరుపతిరెడ్డి, ట్రాకిట్ సంస్థ ఎండీ రామిరెడ్డి, సీనియర్ మేనేజర్ శోభన్ బాబు, టుటౌన్, త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్లు ఎస్.రాజిరెడ్డి, ఎం.వెంకటనర్సయ్యలు పాల్గొన్నారు.

### అందరూ ఆర్డర్ టు సర్వ్‌ను అనుసరించాల్సిందే

జిల్లాల విభజన నేపథ్యంలో పోలీసు అధికారులు సిబ్బంది అందరు ఆర్డర్ టు సర్వ్‌ను అనుసరించాల్సిందేనని జిల్లా ఎస్పీ షానవాజ్ ఖాసీం అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వంనుంచి తమకు నిర్దిష్టమైన ఆదేశాలు లేనప్పటికీ వచ్చాక వెంటనే వాటికి అనుగుణంగా ఆదేశాలు జారీచేస్తామని, వాటికి అనుగుణంగా సిబ్బంది విధులు నిర్వహించాల్సిందేనని ఎస్పీ తెలిపారు. ఖమ్మం నాలుగో పట్టణ రాణా విషయం పరిశీలనలో ఉందన్నారు. అంతేకాక ఎస్‌బీ, సీసీఎస్, మహిళా రాణా వంటివి కొత్త జిల్లాలోనూ ఉండే వీలుందన్నారు.

ఆంధ్రజ్యోతి Mon, 10 October 2016
epaper.andhrajyothy.com//c/13886566

# EENADU

# క్షణాల్లో ప్రత్యక్షం.. సేవలు సత్వరం

**▮పోలీసు శాఖలో 'ర్యాపిడ్ కాప్ యాప్'**
**▮ప్రవేశపెట్టిన కలెక్టర్, ఎస్పీ**

**ఖమ్మం కమాన్‌బజార్, న్యూస్‌టుడే:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తూ వేగవంతమైన సేవలను అందించడమే లక్ష్యంగా పోలీస్ వ్యవస్థలో 'ర్యాపిడ్ కాప్ యాప్'ను ప్రవేశపెడుతున్నట్లు జిల్లా కలెక్టర్ లోకేశ్‌కుమార్, ఎస్పీ షానవాజ్ ఖాసీం వెల్లడించారు. నియంత్రణ కేంద్రం (కంట్రోల్ సెంటర్)కు అనుసంధానమయ్యే ఈ యాప్‌ను ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లోకేశ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజా సంబంధాలను మెరుగుపరుచుకోవడంతో పాటు సకాలంలో సమస్యల పరిష్కారానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్పీ ఖాసీం మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో సామాన్యునికి సైతం జవాబుదారీగా ఉండటానికి పోలీస్ వ్యవస్థలో సాంకేతికతను అనుసరిస్తున్నామన్నారు. ఈవ్‌టీజింగ్, నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు, ధర్నాలు, ఆందోళనలు, జాతరలో అపశ్రుతులు, అవాంఛనీయ సంఘటనలు, ప్రకృతి వైపరీత్యాలు తదితరాలు జరిగినప్పుడు సమాచారం అందిన వెంటనే పెట్రోలింగ్ సిబ్బందిని, పోలీస్ అధికారులను అప్రమత్తం చేయడమే 'ర్యాపిడ్ కాప్ యాప్' లక్ష్యమన్నారు. స్థానిక పరిస్థితులను పరిశీలించి వెంటనే అక్కడి దృశ్యాలు, వీడియోలు, ఆడియో రికార్డులను వాట్సాప్, మెయిల్ ద్వారా అప్‌లోడ్ చేసేలా యాప్‌ను రూపొందించినట్లు చెప్పారు. పోలీసులు సకాలంలో స్పందించడానికి అధునాతన వ్యవస్థ ఎంతో దోహదపడుతుందన్నారు. యాప్‌తో పాటు జీపీఎస్ వెహికల్ సిస్టం, స్మార్ట్‌ఫోన్ ట్యాబ్‌లెట్, వెబ్ అప్లికేషన్స్‌లో సమాచారాన్ని చూసుకునేలా వ్యవస్థను రూపొందించినట్లు ఎస్పీ వెల్లడించారు. పలు విభాగాలకు సంఘటన సమాచారాన్ని చేరవేయడంతో పాటు.. అక్కడికి పోలీసులు ఎంత సమయంలో చేరుకున్నారు? త్వరితగతిన స్పందించారా? లేదా? అనే అంశాలను యాప్ ద్వారా ప్రత్యక్షంగా ఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారులు పర్యవేక్షించవచ్చున్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన సాంకేతికత ద్వారా కాగిత రహిత సేవలతో పాటు కేసుల పురోగతి, దస్త్రాల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో సంబంధాలను మెరుగుపరుస్తామని ఎస్పీ ప్రకటించారు. అంతకు ముందు వాగ్దృశ్య ప్రదర్శన ద్వారా యాప్ ప్రయోజనాలను షానవాజ్ వివరించారు. కార్యక్రమంలో ఓఎస్డీ భాస్కరన్, ట్రాక్ ఇట్ నౌవ్ టెక్నాలజీస్ సీఎండీ రాంరెడ్డి సీనియర్ మేనేజర్ శోభన్, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న కలెక్టర్, చిత్రంలో ఎస్పీ

# SAKSHI

# 'ర్యాపిడ్‌కాప్'తో దర్యాప్తు వేగిరం

**నూతన పోలీస్ యాప్‌ను ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ**



ర్యాపిడ్‌కాప్ యాప్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ లోకేష్‌కుమార్, ఎస్పీ షానవాజ్ ఖాసీం (ఇన్‌సెట్) ప్రొజెక్టర్‌పై రాపిడ్‌కాప్ యాప్

**ఖమ్మం బుర్హాన్‌పురం:** పోలీస్‌శాఖలో సమాచారాన్ని వేగంగా పంపించేందుకు, పై అధికారులకు తక్షణం విషయాన్ని సమగ్రంగా వివరించేందుకు వాట్సాప్, ఈమెయిల్ తరహాలో నూతన పోలీస్‌యాప్ 'ర్యాపిడ్ కాప్'ను కలెక్టర్ డీఎస్.లోకేష్‌కుమార్, ఎస్పీ షానవాజ్‌ఖాసీం ఆదివారం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లాలో తొలిసారి ఈ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని, దీని ద్వారా జీపీఎస్ వెహికిల్ ట్రాకింగ్ సిస్టమ్స్‌ను స్మార్ట్‌ఫోన్, ట్యాబ్, వెబ్ యాప్స్‌లో చూసుకోవచ్చన్నారు. డయల్ 100 బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, కీలక సమాచారాన్ని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు, పోలీసులకు మధ్య సమాచారాన్ని మార్పిడి చేసేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందని వివరించారు. పోలీసు స్టేషన్లకు, పోలీసు వాహనాలకు, బ్లూకోల్ట్‌్స టీమ్‌లకు, పోలీసు పెట్రోలింగ్ వాహనాలకు సమాచారాన్ని రాపిడ్ కాప్ చేరవేస్తుందన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఆ ప్రాంతం సమీప పోలీస్ స్టేషన్‌కు ఎంత దూరంలో ఉన్నదనే విషయం ఈ యాప్‌ద్వారా అంచనా వేయొచ్చని, కాగిత రహిత సేవలతో పాటు కేసుల పురోగతి, ఫైళ్ల స్థితిగతులు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు తెలుసుకోవచ్చని చెప్పారు. ఈవ్‌టీజింగ్ , నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్, మేజర్ ధర్నాలు, జాతరలు, ప్రకృతి వైపరీత్యాలప్పుడు వచ్చే సమాచారంతో పెట్రోలింగ్ సిబ్బందిని అప్రమత్తం చేయొచ్చన్నారు. ఫొటోలు, వీడియోలు, అడియోలను పై అధికారులకు వాట్సాప్, మెయిల్స్‌కు అప్‌లోడ్ చేయొచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ ఆర్. భాస్కరన్, డీఎస్పీలు పి.సంజీవ్, అశోక్ కమార్, వీరేశ్వరరావు, సీఐ తిరుపతిరెడ్డి, ట్రాకయిట్ టెక్నాలజీస్ అధ్యక్షులు రామ్‌రెడ్డి, సీనియర్ మేనేజర్ శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Mon, 10 October 2016
epaper.sakshi.com//c/13816625

**Andhrabhoomi**

ఆంధ్రభూమి

# ఆధునిక సేవలు

**★ కలెక్టర్, ఎస్పీ**

ఖమ్మం(ఖిల్లా), అక్టోబర్ 9: శాంతిభద్రతల పరిరక్షణలో ఆధునిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్, ఎస్పీ లోకేష్‌కుమార్, షానవాజ్ ఖాసింలు పేర్కొన్నారు. ఆదివారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో అకస్మాత్తుగా జరిగే సంఘటనలు, ప్రమాదాల సమాచారాన్ని చేరవేసే రాపిడ్ కాప్ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలు, ప్రమాదాలు వాటిల్లినప్పుడు సంఘటనా స్థలానికి సకాలంలో చేరేవిధంగా రాపిడ్ కాప్ యాప్‌ను **(మిగతా 8లో)**




మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీలు

# ఆధునిక సేవలు

రూపొందించడం జరిగిందన్నారు. ఈ యాప్‌తో అనేక ఉపయోగాలు ఉన్నాయని, నేరాలను అరికట్టడంతో పాటు ప్రమాదంలో ఉన్న వారిని రక్షించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ వినూత్న రాపిడ్‌కాప్ యాప్‌తో పాటు జిపిఎస్ వెహికల్ ట్రాకింగ్ సిస్టంను స్మార్ట్‌ఫోన్, ట్యాబ్‌లెట్, వెబ్ అప్లికేషన్స్‌లో చూసుకునే విధంగా డిజైన్ చేసి జిల్లాలో ప్రవేశపెడుతున్నట్లు వారు వెల్లడించారు. డయల్ 100, బాధితుల ఫిర్యాదులు, ఇతర మాధ్యమాల ద్వారా వచ్చే సమాచారాన్ని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు, టూవే కమ్యూనికేషన్ ద్వారా స్థానిక పోలీస్‌స్టేషన్లు, పోలీస్ వాహనాలకు, బ్లూకోల్ట్స్ టీమ్‌లకు, పోలీస్ పెట్రోలింగ్ వాహనాలకు సమాచారం చేరవేస్తుందని చెప్పారు. అత్యాధునిక టెక్నాలజీ గల యాప్‌కు జిపిఎస్ అనుసంధానం కలిగి ఉంటుందని, అత్యవసర పరిస్థితులను ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం అందించి అప్రమత్తం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి భాస్కరన్, సిఐ తిరుపతిరెడ్డి, ట్రాక్‌యిట్‌నవ్ టెక్నాలజీస్ సిఎండి రాంరెడ్డి, సీనియర్ మెనేజర్ శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల అదుపునకు 'ర్యాపిడ్‌కాప్' యాప్

**• ప్రారంభించిన ఎస్పీ, కలెక్టర్**






**ఖమ్మం :** జిల్లాలో నేరాలను అరికట్టేందుకు, అత్యవసర సమయాల్లో వెంటనే స్పందిస్తూ సమాచారాన్ని చేరవేసే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల 'ర్యాపిడ్‌కాప్ యాప్'ను కలెక్టర్ డిఎస్ లోకేష్ కుమార్, ఎస్పీ షాహన్ వాజ్‌ఖాసీంలు ప్రారంభించారు. ఆదివారం ఖమ్మంలో ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో గల ఎస్పీ స్పెషల్ బ్రాంచ్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఈ యాప్‌ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో ఆధునిక ప్రమాణా లతో కూడిన పోలీసు వ్యవస్థను ఏర్పటులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ర్యాపిడ్ యాప్ కాప్‌తో పాటు జీపీఎస్ వేహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్‌ను తీసుకొచ్చారు. స్మార్ట్‌ఫోన్, ట్యాబ్‌లెట్, వెబ్ అప్లికేషన్స్‌లో చూసుకునేవిధంగా డిజైన్ చేసి జిల్లాలో ప్రవేశాపెడుతున్నామని తెలిపారు. సామాన్యుడికి జవాబుదారీగా ఉండటయే దీని ముఖ్యోద్దేశమన్నారు. డయల్100, బాధితులు ఫిర్యాదులు, ఇతర మాధ్యమాల ద్వారా వచ్చే సమాచారాన్ని కీలకమైన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు స్థానిక పోలీసులకు మధ్య సమాచారాన్ని మార్పిడి చేసి (టూ వే కామ్యూనికేషన్) సంబంధిత పోలీసు స్టేషన్లకు, బ్లూకోల్ట్స్ టీమ్‌లకు, పోలీసు పెట్రోలింగ్ వాహనాలకు సమాచారం చేరవేస్తోందని అన్నారు. జీపీఎస్ అనుసంధానం గల వాహనా లు ఘటనా స్థలానికి చేరుకొన్న సమయాన్ని, అక్కడ పరిస్థితులను మోబైల్ ఫోన్‌లో లైవ్ ట్రాకింగ్ ద్వారా చూడవచ్చు అని తెలిపారు. ఈ వాహనాలు ఇతర ప్రాంతలకు వెళ్లితే యాప్ ద్వారా అలార్ట్ మెసెజ్ అధికారుల కు వస్తోందని అన్నారు. ఓఎస్‌డీ భాస్కరన్, డీఎస్పీలు అశోక్‌కుమార్, వీరేశ్వరరావు, సీఐలు తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, వెంకటనర్సయ్య, ఆంజనేయులు, ట్రాక్‌యిట్ నౌవ్ టెక్నాలజీస్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, సీనియర్ మేనేజర్ శోభన్ బాబు పాల్గొన్నారు.

Surya



# ప్రజా భద్రతే ప్రధాన లక్ష్యం

- రాపిడ్‌కాప్ యాప్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ
- సామాన్యుడికి జవాబుదారీగా ఉండటమే దీని ముఖ్య ఉద్దేశం : జిల్లా కలెక్టర్, ఎస్పీ



ఖమ్మం, మేజర్‌న్యూస్: ప్రజాభద్రతే ప్రధాన లక్ష్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నేరాలను అరికట్టేందుకు, అత్యవసర సమయాల్లో, ఆకస్మాత్తుగా జరిగే సంఘటనలకు వెంటానే స్పందిస్తూ సకాలంలో సంఘటన స్థలానికి చేరుకునే విధంగా సమాచారాన్ని చేరవేసే అత్యంత ప్రభావవంతమైన రాపిడ్‌కాప్ యాప్‌ను జిల్లాలో ఆవిష్కరణకు జిల్లా కలెక్టర్ లోకేష్‌కుమార్, ఎస్పీ షానవాజ్‌ఖాసీం శ్రీకారం చుట్టారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఆధునిక ప్రమాణాలతో కూడిన పోలీసు వ్యవస్థను రూపొదించాలన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ వినూత్న రాపిడ్‌కాప్ యాప్‌తో పాటు జిపిఎస్ వెహికల్ ట్రాకింగ్ సీస్టమ్స్‌ను స్మార్ట్‌ఫోనప్, ట్యాబ్‌లెట్, వెబ్‌అప్లికేసన్స్‌లో చూసుకునేవిధంగా డిజైన్ చేసి జిల్లాలో ప్రవేశ పెడుతున్నామని తెలిపారు. సామాన్యుడికి జవాబుదారీగా ఉండటమే దీని ముఖ్య ఉద్దేశమని, అందుకు అనుగుణంగా ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా పోలీసుల వ్యవహారశైలి మరింత పెంపొందించుకునే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. డయల్ 100, బాధితులు ఫిర్యాదులు, ఇతర మాధ్యమాల ద్వారా వచ్చే సమాచారాన్ని కీలకమైన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు స్థానిక పోలీసులకు మధ్య సమాచారాన్ని మార్పిడి చేసి (టూ వే కమ్యూనికేసన్) సంబంధిత పోలీసు స్టేషన్లకు, పోలీసు వాహనాలకు, బ్లూకోల్ట్స్ టీమ్‌లకు, పోలీసు పెట్రోలింగ్ వాహనాలకు సమాచారం చేరవేస్తుంది. అలాగే సంఘటన జరిగిన ప్రాంతాలకు సమీపంలో ఉన్న పోలీసు వాహనాలకు సకాలంలో చేరుకునే విధంగా అధికారులు ఆదేశాలు జారీ చేస్తారు. అత్యాధునిక టెక్నాలజీ గల యాప్‌కు జీపిఎస్ అనుసంధానం కలిగి ఉన్న పోలీసు వాహనాలు ఎంత సమయంలో ఘటన జరిగిన ప్రదేశానికి చేరుకున్నది, వచ్చిన సమాచారంపై పోలీసులు ఎంత త్వరగా స్పందించారో తెలుసుకునే విధంగా తమ మొబైల్ ఫోన్లు, వెబ్ అప్లికేషన్లలో, ఆండ్రాయిడ్, ఐవోఎస్ ఫోన్లలో లైవ్ ట్రాకింగ్‌లో నేరుగా పరిస్థితులను పర్యవేక్షిస్తూ అందుకు అనుగుణంగా తగిన సూచనలు ఇచ్చే విధంగా ఆధునిక సాంకేతిక టెక్నాలజీతో కూడిన రాపిడ్‌కాప్ యాప్‌ను రూపొందించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పోలీసు వాహనాలు తమ పరిధి దాటి ఇతర ప్రాంతాలకు వెళ్లినట్లాయితే జియో ఫెనిషింగ్ ఐడియాల్, జిపిఎస్ ద్వార అలార్ట్ మెసేజ్ అధికారులకు తెలియజేస్తుంది. ఈ నూతన టెక్నాలజీ ద్వారా కాగిత రహిత సేవలతో పాటు కేసుల పురోగతి, ఫైళ్ళ స్థితిగతులను ఎప్పటికప్పుడు సులభంగా తెలుసుకునేందుకు దోహదపడుతుందన్నారు. దీనిద్వారా పోలీసు వ్యవస్థలో మరింత పారదర్శకత రావడంతో పాటు సిబ్బందిలో అలసత్వం వీడే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఈవ్‌టిజింగ్, నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్, మేజర్ ధర్నాలు, జాతరలు, ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు వెంటనే వచ్చే సమాచారంతో పెట్రోలింగ్ సిబ్బందిని పోలీసు అధికారులను అప్రమత్తం చేస్తుందని, అక్కడ ఉన్న పరిస్థితులను వాస్తవాలను పరిశీలించి అవసరమైతే ఫోటోలు, వీడియోలు, అడియోలపై అధికారులకు వాట్సయాప్, మెయిల్స్‌కు అప్‌లోడ్ చేసే విధంగా రాపిడ్‌కాప్ యాప్ ను రూపొందించారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాల ద్వారా ప్రజాసంబంధాలు మెరుగు పరిచే చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సాయికృష్ణ, ఓఎస్‌డి అడ్మిన్ భాస్కరన్, సిఐ తిరుపతిరెడ్డి, ట్రాక్‌యిట్ సౌవ్ టెక్నాలజీస్ ప్రెసిడెంట్ అండ్ సిఎండి రామ్‌రెడ్డి, సీనియర్ మెనేజర్ శోభన్‌బాబు పాల్గొన్నారు.